Aanandamaananda Maanadamani - (2) Yaesunito Naenu Paadedanu *Parabhu*

## పాట నెం. 4 / Song No. 4

**పల్లవి** దవళవర్ణుడా,రత్నవర్ణుడా-పదివేలలో అతిప్రియుడా-అతికాంక్షనీయడా-(2)
ఎందుకయ్యా మాపై ప్రేమా - ఎందుకయ్యా మాపై కరుణ - (2)

1 ఘోరపాపినైన నన్ను - లోకమంత వెలివేసినా
అనాధగాఉన్న నన్ను - ఆప్తులంతా దూషించగా - (2)
నీ ప్రేమ నన్నాదుకొని - నీ కరుణ నన్నోదార్చెను - (2)

2 గాయములతో ఉన్న నన్ను - స్నేహితులే గాయపర్చగా
రక్తములో ఉన్న నన్ను బంధువులే వెలివేసినా - (2)
నీ రక్తములో నను కడిగి - నీ స్వారూప్యము నా కిచ్చితివా - (2)

3 అర్హతలేని నన్ను నీవు - అర్హునిగా చేసితివి
నీ మహిమలో నిలబెట్టుటకు నిర్దోషిగా చేసితివి - (2)
నీ సేవలో నను వాడుకొని - నీ నిత్యరాజ్యము చేర్చితివి - (2)

**Pallvi** Davalavarnudaa,Ratnavarnudaa-Padivelalo Atipriyudaa-Atikaankshaneeyadaa-(2)
Endukayyaa Maapai Praemaa - Endukayyaa Maapai Karuna - (2)

1 Ghorapaapinaina Nannu - Lokamanta Velivaesinaa
Anaadhagaaunna Nannu - Aaptulantaa DooshiMchagaa - (2)
Nee Praema Nannaadukoni - Nee Karuna Nannodaarchenu - (2)

2 Gaayamulato Unna Nannu - Snaehitulae Gaayaparchagaa
Raktamulo Unna Nannu Bandhuvulae Velivaesinaa - (2)
Nee Raktamulo Nanu Kadigi - Nee Svaaroopyamu Naa Kichchitivaa - (2)

3 Arhatalaeni Nannu Neevu - Arhunigaa Chaesitivi
Nee Mahimalo Nilabettutaku Nirdoshigaa Chaesitivi - (2)
Nee Saevalo Nanu Vaadukoni - Nee Nityaraajyamu Chaerchitivi - (2)

### పాట నెం. 5 / Song No. 5

పల్లవి : నీ చేతితో నన్ను పట్టుకో - నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పిచేతిలో సిలను నేను అనుక్షణము నన్ను చెక్కుము - (2) *నీ*

1 అంధకార లోయలోన - సంచరించిన భయము లేదు
నీ వాక్యం శక్తిగలది - నా త్రోవకు నిత్యవెలుగు - (2) *నీ*

2 ఘోరపాపిని నేను తండ్రి - పాప యూబిలో పడియుంటిని
లేవనెత్తుము శుద్ధిచేయుము - పొందనిమ్ము నీదు ప్రేమను - (2) *నీ*

3 ఈ భువిలో రాజు నీవే - నా హృదిలో శాంతినీవే
కుమ్మరించుము నీదు ఆత్మను జీవితాంతము సేవచేసెదన్ - (2) *నీ*

Pallvi Nee Chethitho Nannu Pattuko - Nee Aathmatho Nannu Nadupu
Shilpi Chethilo Shilanu Nenu - Anukshanamu Nannu Chekkumu - (2) *Nee*

1 Andhakaara Loyalona - Sancharinchinaa Bhayamu Ledu - (2)
Nee Vaakyam Shakthigaladi - Naa Throvaku Nithya Velugu - (2) *Nee*

2 Ghorapaapini Nenu Thandri - Paapa Oobhilo Padiyuntini - (2)
Levaneththumu Shudhdhi Cheyumu - Pondanimmu Needu Premanu - (2) *Nee*

3 Ee Bhuvilo Raaju Neeve - Naa Hrudilo Shaanthi Neeve - (2)
Kummarinchumu Needu Aathmanu - Jeevithaanthamu Seva Chesedan - (2) *Nee*

అక్టోబర్ - 2015 జన్మదినములు స్తుతించి, ఆశీర్వదించండి

| | | |
|---|---|---|
| 2 | శ్రీమతి. విజయ రాణి | Mrs. Vijaya Rani |
| 4 | శ్రీ. నవీన్ S/o. విల్సన్ బాబు | Mr. Naveen S/o. Wilson Babu |
| 11 | మిస్. సెలెస్టి D/o. సుధీర్ శ్యామ్ | Miss. Selesti D/o. Sudheer Shyam |
| 12 | బేబి స్టెల్లా D/o. కె. శేఖర్ | Miss. Stella D/o. K. Shekar |
| 18 | శ్రీ. సన్నుతి అల్వాల్వర్ | Mr. Sannuthi Alwalwar |
| 19 | మిస్. నాన్సి S/o. ప్రవీణ్ గోహిల్ | Mast. Aaron S/o. Luke Rao |
| 22 | మాస్టర్. ఆరోన్ D/o. లూక్ రావ్ | Miss. Nancy D/o. Pravin Gohil |
| 25 | శ్రీమతి. సురేఖ ప్రకాష్ | Mrs. K. Surekha Prakash |

అక్టోబర్ - 2015 వివాహ వార్షికోత్సవములు స్తుతించి, ఆశీర్వదించండి

| | | |
|---|---|---|
| 15 | శ్రీ. చార్ల్స్ వేమూరి శ్రీమతి. దివ్య | Mr. Charles Vemuri & Mrs. Divya |

| | |
|---|---|
| సండేస్కూల్ సూపరింటెండెంట్ SUNDAY SCHOOL TEACHERS | Sunday School Superintendent |
| శ్రీమతి. వి. దివ్య | Mrs. V. Divya |
| సండే స్కూల్ టీచర్స్ SUNDAY SCHOOL TEACHERS | Sunday School Teachers |
| శ్రీమతి. రోస్లీన్ & శ్రీమతి. సురేఖ | Mrs. Roseline & Mrs. Surekha |

### ప్రకటనలు

1 ప్రతి ఆదివారం ఆరాధన ఉ. 6:45 నుండి 8:20 వరకు జరుగును.
2 ప్రతి నెల మొదటి ఆదివారం - ప్రభు భోజన సంస్కారం.
3 ప్రతి ఆదివారం సండేస్కూలు ఉద. 7.30 నుండి 8.30 వరకు జరుగును.
4 ప్రతి రెండవ. నాల్గవ శుక్రవారాలు సా||6.00 గం||లకు స్త్రీల మైత్రి జరుగును.
5 ప్రతి శనివారం సా|| 8.00 గం||లకు క్వయిర్ ప్రాక్టీస్.
6 ప్రతి శనివారం సాయంత్రం 6 గం. లకు వాయిద్యములు ఉచితముగ నేర్పించబడును.
7 ప్రతి రెండవ. నాల్గవ శుక్రవారాలు సా||7.30 గం||లకు విజ్ఞాపణ ప్రార్థన జరుగును.
8 ప్రతి రెండవ. నాల్గవ శనివారాలు సా||6.00 గం||లకు యౌవనస్తుల ఆరాధన జరుగును.
9 ప్రతి నెల రెండవ ఆదివారం ఆరాధనా అనంతరం పాస్టరేట్ కమిటీ ఉ. 8.30 నుండి 9.30 వరకు జరుగును.
10 ఈ నెల ఆదివారపు ఆరాధనలు మరియు ప్రత్యేక కార్యక్రమాల కొరకు ప్రార్థించండి.

ముగింపు పాట - నెం.

జనకా కుమారాత్మలను నేక దేవా-ఘన మహిమ చెల్లును దనరా నిత్యముగా
ఘన మహిమ చెల్లును (3) దనరా నిత్యముగా......-పరిశుద్ధ....

# సంఘ దీపిక


ఎప్ వర్త్ మెథడిస్ట్ తెలుగు చర్చ్
సెక్టర్-12, నెరూల్, నవి ముంబయి- 400 706.


## అక్టోబర్ - October - 2015

ప్రభువు నందు ప్రియ నెరూల్ సంఘమా...

సర్వోన్నతుడు, మహిమోన్నతుడు, అత్యధిక ధనసంపన్నుడైన పరలోకపు తండ్రి, రక్షకుడైన యేసు ప్రభువు మరియు మనందరి ఆదరణ కర్తయైన పరిశుద్ధాత్మ అను త్రియేక దేవుని నామములో మీకందరికి "కోతకాలపు పండుగ శుభాకాంక్షలు."

ఈ లోకంలో ధనవంతులు అని ఎవరిని అంటాము? కోట్లకొలది డబ్బు, విస్తారమైన భూములు, ఇండ్లు కలిగిన వ్యక్తినేగదా! అయితే ఈలోకపు ధనవంతులు... దేవునికంటె ధనవంతులా? ఎంత సంపాదించినా, ఇదంతా నాది అని గర్వించిన, అనుభవించడానికి ఆయుస్సు ఉండాలి కదా! కావున మానవులు ఈలోకసంబంధమైన ధనానికి, స్థిర ఆస్తులకు తాత్కాలికంగా యజమానులని పిలువబడుతారు. గొప్పధనవంతుడు, ఎన్నో ఆస్తులకు యజమాని ఒకవేళ మరణిస్తే దానికి మరొకరు యజమాని అవుతారు, కానీ అదే సృష్టికర్తయైన దేవుని విషయంలో మనం జాగ్రత్తగా ఆలోచిస్తే అంతరిక్షంలో మనభూమి ఒక్కటేకాదు, లెక్కింపశక్యం కాని గ్రహాలకు, నక్షత్రమండలాలకు, కంటికి కనిపించేవి మరియు కనిపించని మహాశక్తులకు నిజమైన, శాశ్వతమైన యజమాని దేవుడే కదా! అంత కంటే గొప్ప ధనవంతుడు ఇంకెవరైనా ఉన్నారా? ఇది నాది అది నాది అనుకుంటూ కొన్నిలక్షలు, కొన్ని ఇండ్లు, కొంత భూమి, నీ పెరుమీద ఉన్నంతమాత్రాన నీవు నిజమైన యజమానివి ఎలా కాగలవు? ఈ రోజు నీ ప్రాణంపోతే నీ ఇంటివారే త్వర త్వరగా సమాధికార్యాలు చేసి భూమిమీద నిన్ను కనబడకుండ చేయగలరు. అందుకే నాది అంటూ ఈ భూమిమీద ఏదిలేదు. దయచేసి సత్యాన్ని గ్రహించి ప్రశాంతంగా ఉన్నదాంట్లో తృప్తి కలిగి జీవించండి. లేనిదాని కొరకు ఆశపడకు. నాది అనే నీ ఆస్తి అంతా మొదట దేవునిది. అందుకే దేవుడు ఇలా అంటున్నాడు. "భూమియు దాని సంపూర్ణతయు, లోకమును దాని నివాసులును యెహోవావే" కీర్తనలు 24:1. భూమి దేవునిదే, మానవులందరు దేవునిసొత్తే. అన్నింటికి యజమానుడు దేవుడే. కాబట్టి ఈ భూమి మీద నాదంటూ ఏది లేదని గ్రహించు.

సహాయపడే హస్తం (సంఘం) - ఒకరి హృదయ ద్వారాలను సువార్త కోసం తిరువగలదు.

మన ప్రభువైన యేసుక్రీస్తు కృపా సమాధానములు మీకందరికీ తోడైయుండును గాక.


ఇట్లు : - ప్రభు పరిచర్యలో
9930 2100 38 రెవ. బి. దేవి

